క్లుప్తంగా...

రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మల్లాపూర్: మల్లాపూర్ నోమా, బెల్ సబ్ స్టేషన్ పరిధిలోని ఫీడర్ల మరమ్మతుల కారణంగా సోమవారం 14వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మల్లాపూర్ విద్యుత్ ఏఈ తెలిపారు. చాణిక్యనగర్, గోకుల్‌నగర్, ఛాండీయానగర్, బాబానగర్, గుల్మోర్ గార్డెన్, శక్తిసాయినగర్, అశోక్‌నగర్ 11కేవీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నెహ్రూనగర్, అశోక్‌నగర్, మర్రిగూడ, హెచ్‌సీఎల్ గేట్ తదితర కాలనీల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.

లో ప్రెషర్ లేకుండా చూడాలి

కుషాయిగూడ: తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని కార్పొరేటర్ ప్రభుదాస్ అధికారులను ఆదేశించారు. శనివారం మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్, రాజీవ్‌నగర్‌లో తాగునీటి లో ప్రెషర్ సమస్యలను వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి పరిశీలించారు. స్థానికులతో మాట్లాడారు. లో ప్రెషర్ కారణంగా నిత్యం ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. అలాగే డివిజన్‌లో ఎక్కడా నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట వాటర్‌వర్క్స్ మేనేజర్ వేణుగోపాల్ ఉన్నారు.

యూజీడీ పనుల పరిశీలన



యూజీడీ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ జవహర్‌నగర్ కాలనీలో జరుగుతున్న యూజీడీ నిర్మాణ పనులను కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ జలమండలి మేనేజర్ వేణుగోపాల్‌నాయుడుతో కలిసి పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ ఓపెన్ నాలాల స్థానంలో యూజీడీల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సంపత్‌రావు, కిషోర్, మల్లేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాలను ప్రజలకు పంచుతాం



జాతీయ జెండాలను కార్పొరేటర్‌కు అందజేస్తున్న పోస్ట్‌మాస్టర్

మల్లాపూర్: హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా శనివారం జీహెచ్‌ఎంసీ స్టాండిగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్‌ను నాచారం పోస్టాఫీస్ ద్వారా విక్రయిస్తున్న జాతీయ పతకాల గురించి వివరించారు. అనంతరం జాతీయ జెండాలను కార్పొరేటర్ కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన జాతీయ జెండాలను ప్రజలకు ఉచితంగా పంచుతామని తెలిపారు. పోస్ట్‌మాస్టర్ కు.జగదీశ్వర్ తదితరులు ఉన్నారు.

ఓటర్ నమోదు ప్రకియపై ఆరా



బీఎల్‌వోలతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య

మల్లాపూర్: నెహ్రూనగర్‌లో జరుగుతున్న ఓటర్ నమోదు ప్రకియను శనివారం మేడ్చల్ మల్కాజిగిరి అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య పరిశీలించారు. ఓటరు నమోదు, చిరునామాల మార్పు వంటి విషయాలపై బీఎల్‌వోలను అడిగి తెలుసుకున్నారు. కార్యకమంలో ఎలక్షన్ ఈఆర్‌వోలు శ్రీనివాస్, ముకుందరెడ్డి, సూపర్‌వైజర్ ముకేష్, బీఎల్‌వోలు తదితరులున్నారు.

స్వామి వివేకానంద యువక్ సంఘ్ నూతన కమిటీ



ఉప్పల్: చిలుకానగర్ స్వామి వివేకానంద యువక్ సంఘ్ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తీర్మానం చేశారు. నూతన అధ్యక్షుడిగా ముక్కాల హరికృష్ణ, జనరల్ సెక్రటరీ తుమ్మల పరమేష్, ఉపాధ్యక్షులుగా ఈరెల్లి రవీందర్‌రెడ్డి, విశ్వనాథ్, దండుగుల స్వామి, జాయింట్ సెక్రటరీగా చెన్నోజ్వల పవన్ కుమార్, ఆర్గనైజర్‌గా ఆలె నరేందర్‌ను ఎన్నుకున్నారు. వీరితో పాటు పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ముఖ్య సలహాదారులు ముక్కాల రామకృష్ణ, మాజీ అధ్యక్షులు గనోరే రాజు తెలిపారు.

వైకుంఠధామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు



చిలుకానగర్‌లో వైకుంఠధామంలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు



తాగునీటి పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తూ..

ఉప్పల్: వైకుంఠధామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం చిలుకానగర్ డివిజన్‌లోని కుమ్మరి సామాజికవర్గం వైకుంఠధామం అభివృద్ధికి రూ.20 లక్షల నిధులతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి ప్రారంభించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వైకుంఠధామాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని అన్ని వైకుంఠధామాలకు ప్రత్యేక నిధులను కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వందేళ్ల వరకు నీటి కొరత ఉండదు..

రామంతాపూర్: సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన కాళేశ్వరం వంటి అనేక ప్రాజెక్టులతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో వందేళ్ల వరకు సాగు, తాగునీటి కొరత ఉండదని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. శనివారం రామంతాపూర్ ప్రగతినగర్‌లో తాగునీటి పైప్‌లైన్ పనులను ఆయన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కేసీఆర్‌నగర్‌లోని పలు బస్తీలు, కాలనీల్లో తాగునీరు దొరకక ప్రజలు అనేక ఇక్కట్లకు గురయ్యేవారని, ఈ ప్రాంతాల్లో మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రవీందర్‌గౌడ్, ప్రగతినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొబ్బాల వెంకటరెడ్డి, బీఆర్‌ఎస్, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

దశలవారీగా సమస్యలకు పరిష్కారం



కార్పొరేటర్ బొంతు శ్రీదేవికి వినతి పత్రం అందజేస్తున్న లక్ష్మీనరసింహ కాలనీ మహిళలు

కుషాయిగూడ: దశలవారీగా సమస్యలకు పరిష్కారం చూపి డివిజన్‌ను అభివృద్ధి పథంలో నిలుపుతామని చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని లక్ష్మీనరసింహకాలనీకి చెందిన మహిళలు, చర్లపల్లి ఇందిరా గృహకల్ప కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు కాలనీ అవసరాలు, సమస్యలపై కార్పొరేటర్‌కు వినతి పత్రం అందజేశారు. లక్ష్మీనరసింహ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు ప్రభుత్వం అందజేసే పథకాలు అర్హులైన వారందరికీ అందేలా చూడాలని కోరారు. సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటానన్నారు. అలాగే అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చొరవ చూపుతానన్నారు. కార్యక్రమంలో స్వరూప, అనసూయ, అనిత, జ్యోతి, సుకన్య, చైతన్య, పద్మ, అనురాధ, ముత్యాలు, సాగర్, శ్యాంప్రసాద్, వెంకట్‌రెడ్డి, సత్తెమ్మ, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటును కలిగి ఉండటం మన బాధ్యత



ఓటర్ నమోదు కేంద్రాన్ని సందర్శించిన కార్పొరేటర్

బోడుప్పల్: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటును కలిగి ఉండటం బాధ్యత అని 4వ డివిజన్ కార్పొరేటర్ కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్ అన్నారు. 4వ డివిజన్‌లోని గ్రీన్ సిటీ కాలనీలో ఓటరు నమోదు కేంద్రాన్ని శనివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేయించుకోవాలన్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. ఓటరుగా నమోదు చేయించుకోవడంలో యువత నుంచి స్పందన లభిస్తోందన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐఏఎస్ మరింత బాధ్యత పెంచింది

టీఎస్ఐఐసీ ఎండీ ఈ.వెంకట నర్సింహరెడ్డి



వెంకట నర్సింహరెడ్డిని సత్కరిస్తున్న ఐలా చైర్మన్ రోషిరెడ్డి తదితరులు

కుషాయిగూడ: మీ ఆదరణ నా బాధ్యతను మరింత పెంచిందని టీఎస్ఐఐసీ ఎండీ ఈ.వెంకట నర్సింహరెడ్డి అన్నారు. టీఎస్ఐఐసీ ఎండీగా కొనసాగుతున్న ఆయన ఐఏఎస్ సాధించిన సందర్భంగా చర్లపల్లి, మల్లాపూర్, నాచారం, ఉప్పల్ సర్వీస్ సొసైటీలు, పారిశ్రామికవాడల అసోసియేషన్ల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి చర్లపల్లిలోని సీఐఏ ఆడిటోరియంలో సన్మాన సభ నిర్వహించారు. సర్వీసు సొసైటీ, ఇండస్ట్రియల్ అసోసియేషన్ల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం నర్సింహరెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల విజన్‌తో పారిశ్రామిక ప్రగతిలో దేశంలోనే మన రాష్ట్రం ముందుందన్నారు. కార్యక్రమంలో జోనల్ మేనేజర్ మాధవి, కమిషనర్ ఉమా మహేశ్వర్, టిఫ్ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, ఐలా చైర్మన్ రోషిరెడ్డి, సెక్రటరి వెంకటేశ్వర్‌రెడ్డి, సీఐఏ అధ్యక్షుడు గోవిందరెడ్డి, సెక్రటరి చంద్రశేఖర్‌రెడ్డి, మిరుపాల గోపాలరావు, రమేష్, ఆర్.జే.మనోహర్‌రాజు, నాచారం, మల్లాపూర్ సర్వీస్ సొసైటీల చైర్మన్లు మహిపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ల పంపిణీ



కాప్రా: కాప్రాలోని ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో శనివారం పలువురు పేద మహిళలకు మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఖాజా బద్రుద్దీన్ హాజరై కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్ఫరాజ్, నయీమ్, రఫీక్, ఖదీర్, గౌస్, ఖాజాపాషా తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ మంజూరు



ఆల్వాల్: కానాజిగూడ ఇందిరానగర్‌కు చెందిన పరుశురాం చికిత్స కోసం సీఎంఆర్‌ఎఫ్ నుంచి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ద్వారా రూ.లక్ష ఎల్‌ఓసీ మంజూరైంది. ఎల్‌ఓసీ ప్రతాన్ని కార్పొరేటర్ సబితా అనిల్‌కిషోర్ పరశురాం కుటుంబసభ్యులకు అందజేశారు.

కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలి



రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు

రామంతాపూర్: టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డిని శనివారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి సుర్వి మురళీగౌడ్, హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు కాలేరు నవీన్, సీనియర్ నేత ఆవులగడ్డ శ్రీనివాస్ యాదవ్ కలిసి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ విజయం సాధించే విధంగా కార్యకర్తలు, నేతలు ఐక్యమత్యంగా కృషి చేయాలని సూచించారు.

చంపుతానని బెదిరించి డబ్బులు లాక్కున్న ఆటో డ్రైవర్

కుషాయిగూడ: ఆటోలో ఎక్కించుకున్న ఓ ప్రయాణికుడిని చంపుతానంటూ బెదిరించి డబ్బులు దండుకున్న ఆటో డ్రైవర్‌ను శనివారం చర్లపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. కాప్రాకు చెందిన బినిత్ కుమార్(20) చర్లపల్లి పారిశ్రామికవాడ బీఎన్‌రెడ్డినగర్‌లోని ఓ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. ఈ నెల 9న మధ్యాహ్నం ఇంటికి వెళ్లేందుకు ఈసీనగర్ కమాన్ వద్ద వేచిచూస్తున్నాడు. ఆటో డ్రైవర్ ఎండీ ఖలీమ్ ఆటోలోకి ఎక్కించుకున్నాడు. కొద్ది దూరం వెళ్లగానే రూ.3 వేలు ఇవ్వాలని, లేదంటే కత్తితో పొడిచి చంపుతానంటూ బెదిరించాడు. భయాందోళనకు గురైన అతడు తన స్నేహితుడి సాయంతో రూ.3 వేలను గూగుల్ పే చేసి అక్కడి నుంచి తప్పించుకొని వచ్చి చర్లపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడు నాచారానికి చెందిన ఆటో డ్రైవర్ ఎండీ ఖలీమ్‌గా గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. సెల్‌ఫోన్ దొంగిలించిన కేసులో గతంలో నిందితుడిపై కేసు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.



కాప్రాలో బస్తీ నిద్రలో రాగిడి లక్ష్మారెడ్డి

అభివృద్ధికి నోచుకోని కాప్రా

కాప్రా: డివిజన్‌లో బస్తీ సమస్యల పరిష్కారం కోసం బస్తీ నిద్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి కాప్రా సాయిరాంనగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాప్రా డివిజన్ పరిధిలో రోడ్లు అస్తవ్యస్తంగా మారాయని, రోడ్లు, డ్రైనేజీ సమస్య చిన్నపాటి వర్షానికే నీరు నిలిచిపోయి కాలనీవాసులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయన్నారు. కాలనీలో ఏ ఒక్కరికి వృద్ధాప్య పింఛన్లు, వితంతు పింఛన్లు, రేషన్ కార్డులు, దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కానీ ఎవరికి అందట్లేదని ప్రజలు కన్నీళ్లు పెటుకుంటున్నారన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పత్తి కుమార్, శేషు, రాఘవరెడ్డి, పోచయ్యగౌడ్, శ్రీనివాస్, శ్రీకాంత్, ఆరిఫ్, మురళీ, రాజు, సుమన్, జగదీష్, రాము యాదవ్, ఏబ్బారెడ్డి, కిరణ్, సందీప్‌గౌడ్, నాగరాజు, శేఖర్, సాయి, విజయ్, కమలాకర్, వినోద్, సాయి, రాజు, గోపాల్‌యాదవ్, అంజయ్య, జైనవీస్, రఫీక్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ కోసం ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: ఉచిత వైద్య శిబిరాలను సీనియర్ సిటిజన్స్ సద్వినియోగం చేసుకోవాలని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మల్లాపూర్ ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అవసరమైన వారికి మందులను అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతినెలా వృద్ధుల కోసం వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నారని, అవకాశాన్ని మల్లాపూర్‌లోని వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ కిరణ్, నర్సు సరిత, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పీఎస్.స్వామి, ప్రధాన కార్యదర్శి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు కృషి



గుర్తింపు కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు

మల్కాజిగిరి: నియోజకవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శనివారం మల్కాజిగిరి ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బాలరాజుగౌడ్, విశాల్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చేందుకు కృషిచేశారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే మైనంపల్లి మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గంలో తగిన స్థలం లేదని, సమీపంలోని మేడ్చల్ ప్రాంతంలో స్థలం ఉందని, మంత్రి మల్లారెడ్డి సహకారంతో ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తానని, అవసరమైతే కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. మల్కాజిగిరి ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి అవసరమైతే మరిన్ని నిధులు ఖర్చుచేసి పూర్తి చేస్తామన్నారు. అనంతరం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సిద్ధం చేసిన గుర్తింపు కార్డులను జర్నలిస్టులకు అందజేశారు. కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



అలరించిన కూచిపూడి

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో శనివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నాట్యాచార్య సౌందర్య కౌశిక్ 25మంది శిష్య బృందంచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

'పేదలను మోసం చేస్తున్న బీఆర్‌ఎస్ సర్కార్'



షేక్ మాదర్‌వల్లి

ఉప్పల్: పేదలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం మోసం చేస్తోందని కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మాదర్‌వల్లి శనివారం ఓ ప్రకటనలో విమర్శించారు. పది రోజులుగా ఉప్పల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లేక విద్యార్థుల సర్టిఫికెట్లు పూర్తిగా పెండింగ్‌లో ఉన్నాయని, అదే సమయంలో సర్కార్ ప్రవేశపెట్టిన బీసీ లోన్, మైనార్టీలకు రూ.లక్ష ఆర్థిక సాయం, సొంత ఇల్లు కట్టుకునే వారికి రూ.3 లక్షల లోన్స్ దరఖాస్తులను తీసుకునే వారు లేక పేదలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ అధికారులు, వెంటనే పూర్తిస్థాయి అధికారిని నియమించాలని, గృహలక్ష్మి పథకం దరఖాస్తును పొడగించాలని డిమాండ్ చేశారు.

ప్రజాసేవలో ముందుండాలి



మల్కాజిగిరి: ప్రజాసేవను కూడా విద్యార్థులు లక్ష్యంగా ఎంచుకోవాలని మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేంద్రనాథ్ సూచించారు. శనివారం సెయింట్ మిచ్చెల్ హైస్కూల్ విద్యార్థులతో ప్రజాప్రతినిధితో ఇంటరాక్ట్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జీవితంలో ప్రజాప్రతినిధిగా ఎన్నికకావడం అదృష్టంగా భావిస్తామని, ప్రజలకు నేరుగా సేవచేసే అవకాశం కలుగుతుందన్నారు.

ఈసీఐఎల్ ఉద్యోగి ఆత్మహత్య



టి.చందు (ఫైల్)

కుషాయిగూడ: అనారోగ్యం బాధపడుతూ ఈసీఐఎల్ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన ఘటన శనివారం చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఈసీఐఎల్‌లో ఉద్యోగం చేసే తరిగొప్పుల బాలనర్సింహ(54) రెడ్డికాలనీలో నివాసం ఉంటున్నాడు. కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాడు. మనస్థాపంతో రాత్రి బెడ్‌రూంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం భార్య బెడ్‌రూంలోకి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఆధారాలను సేకరించిన కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మానసిక రుగ్మతతో కారుడ్రైవర్..



బాలనర్సింహ (ఫైల్)

మానసిక రుగ్మతతో ఓ కారు డ్రైవరు ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన ఘటన శనివారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ వివరాల ప్రకారం.. జమ్మిగడ్డ, భరత్‌నగర్ కాలనీకి చెందిన టి.చందు(29) కారు డ్రైవర్. అతడికి భార్య పావనీ ఉన్నారు. శుక్రవారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ చెప్పాడు. గతంలోనూ పలుమార్లు ఇలాగే అనడంతో పట్టించుకోలేదు. సాయంత్రం మళ్లీ ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకున్నానని చెప్పాడు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వెతకగా కుషాయిగూడ డీ మార్ట్ సమీపంలో పడి ఉన్నాడు. వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతిచెందినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

PUBLIC NOTICE

(Residential Apartments Complex situated in Plots Nos. 15 & 16, Municipal Door Nos. 24-88/41 & 24-88/41/1, survey No. 480, Arafat Lane, East Anandbagh, Safilguda, Malkajgiri circle of GHMC, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District (Telangana State)

Dated 09.08.2023.

1. General public is hereby notified that the above mentioned residential apartments complex comprising of three (3) floors / storied with two (2) flats in each floor, i.e, six (6) flats in total is the joint property of (i) Sri Mohammed Moosa s/o Sri Abdul Munaf, (ii) Sri Reppal Raheez son of Sri Reppal Roshan Sahib (iii) Smt Reppal Rameem w/o Sri Rafiuddin Shaik and D/o Sri Reppal Roshan Sahib and (iv) Smt Reppal Rizwana w/o Sri Mohammed Moosa and D/o Reppal Roshan Sahib and they have purchased the land in their names through registered sale deeds from the lawful owners, and they jointly obtained the building permission for construction of the above said residential apartments complex from the competent authority and constructed the apartments complex out of their own funds and completed the same in all respects. As such, all the above mentioned four (4) individuals are the joint lawful and absolute owners and physical possessors of the same and the said property is not yet got partitioned so far amongst the above mentioned four (4) individuals.

2. It has come to the notice of the individuals No. (ii) and (iii) mentioned above recently that the individuals No. (i) and (iv) mentioned above together with the GPA holder of the individuals No. (ii) and (iii) to whom they have executed separate an unregistered GPAs dated 05.10.2018 and dated 16.10.2018 have entered into Agreement of Sale dated 08.02.2023 purporting to have undertaken to sell one flat situated in the second floor of the above residential apartments complex in favour of Sri Rafiuddin Shaik son of late Yaseen Meaih, aged about (40) years, occupation : Software Engineer r/o H.No. 9-33/A, Gadda Street, Koilakuntla village, earlier in Kurnool District and now in Nandyal District, Andhra Pradesh for a total sale consideration of Rs. 24,00,000/- (Rupees Twenty Four lakhs only) purported to have been paid in 2020 (to whom the amount paid is not mentioned in the Agreement of Sale dated 08.02.2023); that in clause No. (9) of the said Agreement to Sell recites that the Vendors declare that he/she/they will be ready for registration as and when required by the Vendee after receiving the full sale consideration within the stipulated period.

3. The Agreement of Sale dated 08.02.2023 is vitiated by fraud, mis-representation and coercion and is therefore void ab-initio and is not legal and binding upon the parties particularly the individuals No. (ii) and (iii) mentioned above in view of the fact that the entire residential apartments complex is joint property of all the four (4) individuals mentioned above and so far there has been no partition amongst them and consequently any individual out of the joint owners is not legally entitled to deal with the property either in whole or in part. The un-registered separate GPAs dated 05.10.2018 and dated 16.10.2018 were executed by the individuals No. (ii) and (iii) in favour of their agent authorizing him only to represent them individually in the matters of obtaining building permissions from the competent authority for the purposes of construction of the above residential apartments complex and no powers were conferred upon the Agent to deal with property including by way of sale either in part or in whole in any manner. Consequently, the Agreement to Sell dated 08.02.2023 executed by the Agent on behalf of the individuals No. (ii) and (iii) along with the individuals No. (i) and (iv) in favour of Sri Rafiuddin Shaik or anybody else in respect of the above mentioned joint property is not legal and binding upon the individuals No. (ii) and (iii) in any manner in Law and the same is void ab-initio. No manner of right, claim, interest or charge under Law enurres in favour of Sri Rafiuddin Shaik under the said Agreement of Sale or anybody else claiming through or under him under any circumstances either prior to or hereafter this Public Notice.

4. The General public is hereby advised to contact my clients, i.e., individuals No. (ii) and (iii) above mentioned or the undersigned in writing for any further clarification and information in regard to the above mentioned residential apartments complex, which is the joint property of all the four (4) individuals mentioned herein above.

Sd/- MALOJI RAO GHODKAR & ASSOCIATES, Advocates
Office : Plot No. 58, Radhaswamy Colony,
Sikh Road, Secunderabad-500009 (TS)
Mobile No. 9848543439
Mail id maloji2003@yahoo.com.in